తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# వనపర్తి మునిసిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీ కోట కాళీ





- కాంగ్రెస్ పార్టీలోకి భారీగా కొనసాగుతున్న చేరికల పర్వం
- వనపర్తి మున్సిపాలిటీ 8 మంది బిఆర్ఎస్ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలో చేరిక
- పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిని నియోజకవర్గంలోని ప్రజలు అఖండ మెజారిటీతో గెలిపించాలి
- వనపర్తి నియోజకవర్గ అభివృద్ధికి ఎల్లవేళలా అందరికీ అందుబాటులో ఉంటాం
- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి,పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి

**వనపర్తి బ్యూరో, మార్చి 31 (పీపుల్స్ మోటివేషన్):-**

వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి,నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన కౌన్సిలర్లు వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరికలపర్వం భారీగా కొనసాగుతుంది. ఈ క్రమంలో ఆదివారం వనపర్తి మున్సిపాలిటీ కౌన్సిలర్లు 8 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. 13వ వార్డు కౌన్సిలర్ పుట్టపాక మహేష్,20వ వార్డు కౌన్సిలర్ పాకనాటి కృష్ణ,7వ వార్డు కౌన్సిలర్ నక్క రాములు,26వ వార్డు కౌన్సిలర్ జంపన్న యాదవ్,23వ వార్డ్ కౌన్సిలర్ భువనేశ్వరి,19వ వార్డు కౌన్సిలర్ చంద్రకళ,18 వ వార్డు కౌన్సిలర్ సత్యమ్మ,9వ వార్డ్ కౌన్సిలర్ భాష నాయకులకు ఎమ్మెల్యే మేఘా రెడ్డి తో పాటు పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మల్లు రవి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నుంచి నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా బరిలో నిలిచానని తనను వనపర్తి నియోజకవర్గంలోని ప్రజలు అఖండ మెజారిటీతో గెలిపించాలని నియోజకవర్గ అభివృద్ధికి ఎల్లవేళలా అందరికీ అందుబాటులో ఉంటానని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యే మేఘా రెడ్డి మాట్లాడుతూ ఎన్నో కష్టనష్టాలను ఓర్చు కొని వనపర్తి ప్రజలు తనను 25వేల మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలిపించారని అదే తరహాలో వనపర్తి నియోజకవర్గం నుంచి పార్లమెంటు అభ్యర్థి డాక్టర్ మల్లు రవిని 50వేల మెజారిటీ ఇచ్చి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చందర్, కౌన్సిలర్లు వెంకటేష్,విభూది నారాయణ,సత్యం సాగర్,జయసుధ మధు,లక్ష్మీ రవి యాదవ్, సుమిత్ర యాదగిరి,బ్రహ్మం చారి,నాయకులు లక్కాకుల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెర సోదరులను గుండెల్లో పెట్టి చూసుకుంటాం



- వడ్డెరలు కులస్తులు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు తగు చర్యలు చేపడతాం
- వడ్డెర కులస్తులకు అధికారం వచ్చిన వేంటనే వారి సమస్యలన్నీ పరిష్కరిస్తాం
- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి,ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి

**వనపర్తి బ్యూరో, మార్చి 31 (పీపుల్స్ మోటివేషన్):-**

తెలంగాణ వడ్డెర సంఘం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం వనపర్తి పట్టణంలోని దాచే లక్ష్మయ్య ఫంక్షన్ హాలులో నిర్వహించిన జెరిపేటి జైపాల్ సన్మాన వేడుకలో ఎమ్మెల్యే, నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వడ్డెర జాతి కులాస్తులందరినీ గుండెల్లో పెట్టి చూసుకుంటామని ఎవరు ఎలాంటి ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదన్నారు. వడ్డెర కులాస్తుల కులవృత్తికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తామని,వడ్డెరలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు తగు చర్యలు చేపడతామని వారు పేర్కొన్నారు. మల్లు రవి మాట్లాడుతూ వడ్డెర కులస్తులకు అధికారం వచ్చిన వేంటనే వారి సమస్యలన్నీ పరిష్కరిస్తా అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శివరాత్రి బలమల్లు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎత్తిరి గణేష్ రాష్ట్ర వైస్ చైర్మన్ కుంచపు దేవరాజ్ బాలరాజ్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి చెన్నయ్య వనపర్తి పట్టణ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాధికారం దక్కించుకోవడమే.. బలిజల అంతిమ లక్ష్యం

- బలిజల ఆధ్వర్యంలో రాజకీయ పార్టీలకు అతీతముగా ఘనంగా బలిజల ఆత్మీయ కలయిక
- కాపు బలిజల బాగోగులు పట్టని రాజకీయ పార్టీలు..
- కాపులంటేనే భయం..
- అధికారం దక్కనీయకుండా నీచ రాజకీయం చేస్తున్న రాజకీయ పార్టీలు..
- కాపుల రాజ్యాధికారం అంటేనే భయంతో వనికి పోతున్న పార్టీలు..
- కాపులతోనే తిట్టించే ప్రయత్నం చేస్తున్నారు..
- ప్రొపెసర్ పుల్లారెడ్డి, నల్లగట్ల పవన్





**డోన్, మార్చి 31 (పీపుల్స్ మోటివేషన్):-**

డోన్ పట్టణంలోని సాయి ఫంక్షన్ హాలులో బలిజల ఆత్మీయ కలయిక ఘనంగా నిర్వహించారు. కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ పుల్లారెడ్డి, నల్లగట్ల పవన్, పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు.. ఈ సందర్భంగా సంఘీయులతో మాట్లాడుతూ కాపుల సమూహంతో నిండిన ఈ ప్రాంగణం మహా ఆనందం కలిగిస్తోందని, నలుదిక్కులు పిక్కటిల్లేలా బలిజ గర్జన వినిపిస్తోందన్నారు. రాబోవు ఎన్నికల కురుక్షేత్రంలో బలిజలు ఏకతాటిపై ఉండి చట్టసభల్లో బలిజ గళం వినిపించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ముఖ్యంగా రాయలసీమ ప్రాంతాలలో అనేక మంది బలిజలు ఆర్థికంగా సామాజికంగా వెనుకబడి ఉన్నారని, వీరందరికీ రాజకీయ చైతన్యం కోసం రాజకీయాల్లో రాణించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని గడ్డి పోచతో పేనిన తాడు మదపుటేనుగును సైతం బంధించు అనే చందంగా సంఘీయుల సమైక్యతకు అనేక కార్యక్రమాలు సభలు నిర్వహిస్తుందన్నారు. గతంలో ఉన్న రిజర్వేషన్ ను ఇచ్చేందుకు వారి రాజకీయ భవిషత్తు నాశనం అవుతుందన్న భయంతో వ్యతిరేకిస్తున్న కొన్ని రాజకీయ పార్టీలు.. బలిజల ఐఖ్యత, అభివృద్ధి కోసం నిరంతరం నిర్విరామంగా పనిచేస్తుందని తెలిపారు. కాపుల అభ్యున్నతికి, అభివృద్ధికి జనసేన పార్టీ అంభివృద్ధికి, అధికారానికి ఉన్న రకాల అవకాశాలను సద్వినియోగం చేసుకుని రాజ్యాధికారం దిశగా అడుగులు వేస్తామని తెలిపారు. పవన్ కళ్యాణ్ని ముఖ్యమంత్రిగా చూడడమే బలిజల లక్ష్యమని తెలిపారు. పేదరికంతో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న కాపులకు రిజర్వేషన్ ఎంతైనా అవస రమని, పేద విద్యార్థుల భవిష్యత్తుకు సుమార్గం వేసి భావి తరాల బంగారు భవిష్యత్తుకు అందించాలన్నారు.



## జగన్ ప్రభుత్వం ఓడిపోవడం ఖాయం : స్థానికేతరులను ఓడిద్దాం





- శిల్పా పొల్పాకు అడ్డుకట్ట వేద్దాం
- నంద్యాలలో అట్టహాసంగా టిడిపి ఎంపీ అభ్యర్థి డా. బైరెడ్డి శబరి ఎన్నికల కార్యాలయం ప్రారంభం
- మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి

**నంద్యాల, మార్చి 31 (పీపుల్స్ మోటివేషన్):-**

ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి చేసిన పరిపాలన తప్పులే ఆయన మెడకు చుట్టుకొని ఈ సాధారణ ఎన్నికల్లో ఓడిపోతున్నాడని, జగన్ ను ఓటమి భయం వెంటాడుతోందని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి జోష్యం చెప్పారు. ఆదివారం నంద్యాల పట్టణంలో నంద్యాల టిడిపి పార్లమెంట్ అభ్యర్థి బైరెడ్డి శబరి ఎన్నికల కార్యాలయాన్ని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి, నంద్యాల అసెంబ్లీ టిడిపి అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్, నంద్యాల జిల్లా టిడిపి అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ లు ప్రత్యేక పూజలు చేసి అట్టాహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా బైరెడ్డి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అన్నిరంగాల్లో విఫలం అయిందని, ముఖ్యమంత్రి జగన్ అనాలోచిత నిర్ణయాల వల్ల రాష్ట్రం అభివృద్ధిలో 30 ఏళ్ళు వెనక్కు వెళ్లిందని, రాజధాని లేని రాష్ట్రంగా నిలిపారని విమర్శించారు. జగన్ కు ఓటమి భయం పుట్టుకుందని, ఈ ఎన్నికల్లో వై సి పి ప్రభుత్వం కూలిపోతోందని, దేశంలో, రాష్ట్రంలో ఎన్డిఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటు ఖాయమని, చంద్రబాబు నాయుడు మళ్ళీ ముఖ్యమంత్రి అవబోతున్నారని, నంద్యాల పార్లమెంట్ అభ్యర్థిగా బైరెడ్డి శబరి, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో టీడీపీ అభ్యర్థులు భారీ మెజారిటీతో గెలువబోతున్నారని బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఈ ఐదేళ్ళు జగన్ అడ్డగోలుగా రాష్ట్ర సంపదను దోచుకొని విదేశాలకు తరలిపోయందుకు సిద్ధంగా ఉన్నారని బైరెడ్డి ఆరోపించారు. స్థానికేతర అసెంబ్లీ వై సి పి అభ్యర్థులను ఓడిద్దామని, రాజకీయ విలువలు పాటించకుండా డబ్బు ఆహాంకారంతో శిల్పా కుటుంబం శిల్పా పోల్పా అంటూ విర్రవీగుతున్నారని, శిల్పా పోల్పాకు నంద్యాల, శ్రీశైలం నియోజకవర్గం ప్రజలే అడ్డుకట్ట వేయబోతున్నారని బైరెడ్డి అన్నారు. నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి ఐదేళ్ళు ప్రజలసమస్యలు విస్మరించి ధనార్జనే ధ్యేయంగా ఉంటూ ప్రజలకు ఎంపీ ఎవరు అంటే తెలియకుండా ఉన్నారని, మళ్ళీ ఆయనే ఎంపీ గా పోటీచేస్తున్నాడని నంద్యాల జిల్లా ప్రజలు పోచాను ఓడించేందుకు సిద్ధంగా ఉన్నారని బైరెడ్డి అన్నారు. రాయలసీమ అభివృద్ధికి అహర్నిశలు ఉద్యమిస్తున్న బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి కూతురు బైరెడ్డి శబరి ని ఎంపీ గా, నంద్యాలలో ఎన్ఎండి ఫరూక్ ను ఎమ్మెల్యే గా గెలిపించుకోవాల్చిన భాద్యత టీడీపీ నాయకులు, కార్యకర్తలతో పాటు ప్రజలపై ఉందని టీడీపీ జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్, మాజీ రాష్ట్ర విత్తనాభివృద్ధి చైర్మన్ ఏవి సుబ్బారెడ్డి, టీడీపీ రాష్ట్ర నాయకులు తాతిరెడ్డి తులసి రెడ్డి, ఏవిఆర్ ప్రసాద్ లు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ శివ నాగిరెడ్డి, టీడీపీ నాయకులు నరహరి విశ్వనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు. బైరెడ్డి సమక్షంలో పలువురు టీడీపీ చేరికలు, నంద్యాల, శ్రీశైలం, పాణ్యం నియోజకవర్గంలోని పలువురు వై సి పి నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీని వీడి టీడీపీలో చేరారు, వారికి టీడీపీ కండువా కప్పి బైరెడ్డి ఆహ్వానించి సముచిత స్థానం పార్టీలో ఉంటుందన్నారు.



తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

సోమవారం । ఏప్రిల్ । 1 । 2024



# పత్తికొండలో ఘనంగా ఈస్టర్ వేడుకలు





**పత్తికొండ, మార్చి 31 (పీపుల్స్ మోటివేషన్):-**

పత్తికొండ పట్టణంలోని ఆదోని రోడ్డులో గల అపోస్తులుల చర్చిలో ఘనంగా ఈస్టర్ వేడుకలను నిర్వహించారు. చర్చిలో విశేషాలంకరణలు చేసి ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. ఈ సందర్భంగా చర్చి ఫాదర్ జోసెఫ్, ఫాదర్ సుధాకర్ మాట్లాడుతూ.. గుడ్ ఫ్రైడే రోజున శిలువ మరణం చెందిన క్రీస్తు ప్రభువు ఆదివారం పునరుత్థానుడైన సందర్భంగా ఈస్టర్ వేడుకను జరుపుకుంటారన్నారు. మానవజాతి పునరుద్ధరణకే క్రీస్తు ప్రభువు సిలువ మరణం చెందారని అన్నారు.ఏసుక్రీస్తు బోధనలు ప్రపంచ మానవాళికి ఆచరణీయమని ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు శాంతియుతంగా జీవించాలని పిలుపునిచ్చారు.

## ఎస్ఎబిసీఎ సర్వ సభ్య సమావేశంలో ఏకగ్రీవంగా నూతన అధ్యక్షుడిగా శెట్టి విజయకుమార్

- హర్షం వ్యక్తం చేస్తున్న బలిజ సంఘీయులు, సన్నిహితులు
- ప్రస్తుతం ఆరో కన్స్ట్రక్షన్ లిమిటెడ్ ఎండీగానూ,
- అహోబిళం శ్రీకృష్ణదేవరాయ కాపు అన్నదాన సత్రం అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహిస్తున్న శెట్టి విజయకుమార్

**ఆళ్లగడ్డ, మార్చి 31 (పీపుల్స్ మోటివేషన్):-**



స్టేట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్ కాంట్రాక్ట్స్ అసోసియేషన్ (ఎస్ఏబీసీఏ) అధ్యక్షుడిగా శెట్టి విజయకుమార్ ను సర్వ సభ్య సమావేశంలో కాంట్రాక్టర్స్, బిల్డర్స్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దీంతో ఆయన సన్నిహితులు, బలిజ వర్గీయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు ఈనెల 1వ తేదీ నుండి సబ్కా(ఎస్ఏబీసీఏ) అధ్యక్షుడిగా శెట్టి విజయ్ కుమార్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం ఆరో కన్ స్ట్రక్షన్ లిమిటెడ్ ఎండీగానూ, అహోబిళం శ్రీకృష్ణదేవరాయ కాపు అన్నదాన సత్రం అధ్యక్షులుగా శెట్టి విజయ్ కుమార్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అలాగే ఆయన సబ్కా(ఎస్ఏబీసీఏ) ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. ఆయనను అధ్యక్షుడిగా ఎంపిక చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి బాధ్యతలు మరెన్నో ఆయన చేపట్టాలని, ఉన్నతంగా రాణించాలని బలిజ సంఘీయులు, సన్నిహితులు పిలువునిచ్చారు. ఈ సందర్భంగా ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. శెట్టి విజయ్ కుమార్ ది నంద్యాల జిల్లా రుద్రవరం మండలం ఆలమూరు గ్రామం కాగా, ఆయన హైదరాబాద్ లో స్థిరపడ్డారు. వివిధ వ్యాపార రంగాల్లో రాణిస్తున్నారు.

## నూతన న్యూరో ల్యాబ్ నీ ప్రారంభించిన ఎమ్మెల్యే



**నర్సంపేట, మార్చి 30 (పీపుల్స్ మోటివేషన్):-**

నర్సంపేట న్యూరో సెంటర్,మరియు న్యూరో లాబ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణం లో అన్ని సౌకర్యాల తో నెక్కొండ రోడ్ లో నిర్మిత మయిన నర్సంపేట న్యూరో సెంటర్ ను నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారం బించారు.ఇక్కడ న్యూరో సమస్యలతో అనేక మంది ఇబ్బందిపడి దూరం లో ఉన్న వరంగల్,హనుమకొండ కి వెళ్ళే వారని ప్రస్తుతం అనుభవం ఉన్న యువ న్యూరో డి.యం అమృత్ రెడ్డి అందుబాటులో వుంటారని నర్సంపేట డివిజన్ ప్రజలు వీరి సేవలు సద్వినియోగం చేసుకుని న్యూరో సమస్యల నుండి ఉపశమనం పొందాలని అన్నారు.వారి తో పాటు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజా రాం,ప్రధాన కార్యదర్శి జయుడు, డా.మనోజ్ లాల్, డా.మోహన్ రావు, డా.కాసర్ల తిరుపతి రెడ్డి వైద్యులు ఆంధ్రూ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి డా.కట్కూరి రామ కృష్ణ రెడ్డి రెడ్డి సంగం రాష్ట్ర అధ్యక్షుడు గోపు జై పాల్ రెడ్డి,కామిడి సతీష్ రెడ్డి ఉపేందర్ రావు,ఎర్ర యాకూబ్ రెడ్డి,కౌన్సిలర్ కీర్తి,కంది గోపాల్ రెడ్డి, ఎర్ర జగన్ మోహన్ రెడ్డి,మాడుగుల పాపి రెడ్డి,నల్ల రాజి రెడ్డి,అమృత్ రెడ్డి తల్లి దండ్రులు వెంకట్ రెడ్డి,పుష్ప లీల,సోదరుడు అచ్యుత్ రెడ్డి,గాయత్రి,రావుల సురేందర్ రెడ్డి,ఎదునోతులశోబా రంగా రెడ్డి, కిషన్ రెడ్డి,జై హింద్ రెడ్డి,కోమండ్ల గోపాల్ రెడ్డి ,చందు పట్ల వెంకట్ రాం రెడ్డి, టెక్నీషియన్ ఓంకార్,రఘు పాల్గొన్నారు.

## విద్య అత్యున్నత స్థానానికి తీసుకెళ్తుంది

- ప్రముఖ విద్యాసంస్థలైనా విస్ డామ్ స్కూల్లో గ్రాడ్యుయేషన్ మరియు యాన్యువల్ డే సెలబ్రేషన్స్ లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి








**నర్సంపేట, మార్చి 31 (పీపుల్స్ మోటివేషన్):-**

నర్సంపేట పట్టణంలోని ప్రముఖ విద్యసంస్థలైనా విస్డామ్ స్కూల్లో గ్రాడ్యుయేషన్ మరియు యాన్యువల్ డే సెలబ్రేషన్స్ లో ముఖ్యఅతిథిగా నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆ సరస్వతి దేవి ఆశీస్సులతో చిన్నారులందరి జీవితంలో అత్యున్నత స్థాయికి ఎదగాలని అదేవిధంగా విద్య ద్వారానే సమాజం అభివృద్ధిని సాధిస్తుంది ఆని విద్య ద్వారానే విద్యార్థులు అందరూసంస్కారవంతులుగా సమాజంలో తయారవుతారు ఆని విద్య గౌరవాన్ని పెంచుతుంది ఆని విద్య ప్రతి ఒక్కరిని సమాజంలో అత్యున్నత స్థాయిలో నిలబెడు తుంది. కనుక విద్యార్థులందరూ మంచి విద్యను అభ్యసించి బావి భారత పౌరులుగా ఎదగాలని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు. విద్యార్థుల తల్లిదండ్రులు. మరియు నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల 'పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నవోదయలో మెరిసిన రైన్బో విద్యార్థి

**దేవనకొండ, మార్చి 31(పీపుల్స్ మోటివేషన్) :**



దేవనకొండలోని రైన్బో స్కూలుకు చెందిన ఎస్ హర్షవర్ధన్ మార్చి నెలలో నవోదయ ప్రవేశ పరీక్షలో సీటు సాధించడం జరిగినది నవోదయ పాఠశాలకు ఎంపిక కావడం జరిగిందని పాఠశాలకు చెందిన కరస్పాం డెంట్ అల్లిపిరా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ మాట్లాడుతూ విద్యార్థికి అభినందనలు తెలియజేశారు.

## టీడీపీ జెండాను ఎగురవేయడం ఖాయం : మన్నే సుబ్బారెడ్డి



**ప్యాపిలి, మార్చి31 (పీపుల్స్ మోటివేషన్):-**

ప్యాపిలి మండలం బోంచెరువుపల్లె గ్రామంలో ఎన్నికల ప్రచారం సూపర్ సిక్స్ కార్యక్రమంలో భాగంగా గ్రామ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల జయ సూర్యప్రకాష్ రెడ్డి తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కోట్ల జయ సూర్యప్రకాష్ రెడ్డి ప్రసంగించిన అనంతరం... ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో డోన్ నియోజకవర్గంలో బుగ్గన ఓటమి చెందటం ఖాయం మని ప్రతి ఇంటిని, ప్రతి ఊరిని, ప్రతి ప్రాంతాన్ని నాశనం చేసిన చరిత్రహీనుడు ఎవరు అంటే ప్రజలు ముక్తకంఠంతో జగన్ పేరే చెబుతున్నారని అన్నారు.ఐదు సంవత్సరాల తెలుగుదేశం పాలనలో విద్యుత్ చార్జీలు పెంచనే లేదు. పైగా విద్యుత్ లోటుతో ఉన్న రాష్ట్రాన్ని విద్యుత్ మిగులు రాష్ట్రంగా తీర్చిదిద్దాం. అలాంటిది ఈ వైసీపీ ప్రభుత్వం పదేపదే కరెంటు చార్జీలు ఎందుకు పెంచింది? అని ప్రశ్నించారు. ప్రభుత్వాలు మారినప్పటికీ పేదల ఆకలి తీర్చడానికి పెట్టిన ఆహార క్యాంటీన్లను మూసేయడం ఏ రాష్ట్రంలోనూ జరగలేదు. కానీ ఆంధ్రప్రదేశ్ లో మాత్రం జగన్ తెలుగుదేశంపార్టీ మీద పగతో అన్న క్యాంటీన్ లను మూసేయించి పేదల కడుపు కొట్టాడు. తన వ్యక్తిగత కక్ష కోసం, అహంకారం కోసం పేదల నోటికాడి ముద్దను లాక్కున్నాడని అన్నారు. వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తు పై ఓటు వేసి మన డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల జయ సూర్యప్రకాష్ రెడ్డి ని, పార్లమెంట్ అభ్యర్థి బైరెడ్డి శబరి ని గెలిపించుకోని నారా చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రిని చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డోన్ నియోజకవర్గ టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హమారెమ్మ అవ్వ దేవతకు బంగారు ముక్కెర సమర్పించిన సీఐ



**దేవనకొండ, మార్చి 31 (పీపుల్స్ మోటివేషన్):**

దేవనకొండ మండలంలోని గద్దెరాల గ్రామంలో శ్రీశ్రీ గద్దర్ల మారెమ్మ దేవతకు సబ్ ఇన్స్పెక్టర్ భూపాలుడు దంపతులు అమ్మవారికి బంగారపు ముక్కెర ను బహుకరించారు. ఈ సందర్భంగా సార్ దంపతులను గ్రామస్తులు దేవాదాయ శాఖ అధికారులు పూజారులు ఆలయ మర్యాదలతో సత్కరించడం జరిగినది వారికి వారి కుటుంబ సభ్యులకు గద్దర్ల మారెమ్మ ఆశీస్సులు ఉండాలని అమ్మవారి చల్లని దీవెనలు ఆ కుటుంబంపై ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటూ ఆలయా పూజారి దీవించారు. జై గద్దరాళ్ళ మారెమ్మ అవ్వ జై జై గద్దరాళ్ల మారమ్మ అవ్వ అని తలుచుకోవడం జరిగినది.

## నందికొట్కూరులో ఘనంగా ఈస్టర్ వేడుకలు

**నందికొట్కూరు, మార్చి 31 (పీపుల్స్ మోటివేషన్):-**



పట్టణంలోని సిఎస్ఐ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రోజు ఘనంగా ఈస్టర్ వేడుకలను నిర్వహించారు. తనంతరం భక్తి శ్రద్ధలతో పాటలు పాడుకుంటూ ఒకరికొకరు ఈస్టర్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మానవుల పాపాలకై ఏసు క్రీస్తు సిలువలో మరణించి మూడవ రోజు తిరిగి లేచి మృత్యుంజయుడై బయటకు వచ్చాడని అందువల్ల ఈరోజును ఈస్టర్ పండుగగా జరుపుకుంటామని వారు తెలిపారు. కార్యక్రమంలో పాస్టర్స్, మహిళలు, యువకులు సంఘ పెద్దలు పాల్గొన్నారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation



## ఉచిత కంటి వైద్య శిబిరం శిబిరాన్ని ప్రారంభించిన డోన్ సివిల్ జడ్జి తంగమణి



**డోన్, మార్చి 31 (పీపుల్స్ మోటివేషన్):-**

స్ఫూర్తి సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం నాడు ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరానికి డోన్ పట్టణ పరిసర ప్రాంతాల ప్రజల నుంచి విశేష స్పందన వచ్చింది. డోన్ వైద్య పాలీ క్లినిక్ నందు కర్నూలు సుశీల నేత్రాలయ వారి సహకారంతో స్ఫూర్తి సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని డోన్ సివిల్ జడ్జి తంగమణి, సీనియర్ న్యాయవాది నాగభూషణం రెడ్డి లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ఇలాంటి సేవలు అందిస్తున్న స్ఫూర్తి సభ్యులను, వైద్య పాలీ క్లినిక్ యజమాని ప్రవీణ్ లను అభినందించారు. ఈ శిబిరం ద్వారా శుక్లం ఆపరేషన్ కి ఎంపిక అయినవారిని సోమవారం నాడు కర్నూల్ సుశీల నేత్రాలయ హాస్పిటల్ కి తీసుకెళ్తామని సుశీల నేత్రాలయ సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి సభ్యులు, వైద్య పాలి క్లినిక్ సిబ్బంది, సుశీల నేత్రాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రెడ్డి కార్పొరేషన్‌కి నిధులు కేటాయించాలి



**నర్సంపేట, మార్చి 31 (పీపుల్స్ మోటివేషన్):-**

రాష్ట్ర రెడ్డి సంగం అధ్యక్షులు గోపు జైపాల్ రెడ్డి. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తూ మంత్రి మండలి లో నిర్ణయం తీసుకోవడం పట్ల తెలంగాణ రాష్ట్ర రెడ్డి సంఘం హర్షం వ్యక్తం చేసింది. ఈ మేరకు వరంగల్ జిల్లా నర్సంపేట రెడ్డి సంక్షేమ సంఘం.కార్యాలయం లో జరిగిన సమావేశంలో అధ్యక్షులు కంది గోపాల్ రెడ్డి అధ్యక్షత వహించిగా ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర రెడ్డి సంగం అధ్యక్షులు గోపు జై పాల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి మంత్రి మండలి కి,శాసన సభ్యులకి రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల కృతజ్ఞతలు చేశారు.తక్షణమే రెడ్డి కార్పొరేషన్ కు రూ .5000 కోట్ల నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. నిరుపేద రెడ్ల సంక్షేమం కోసం ఉద్యమం చేసిన నర్సంపేట రెడ్డి సంక్షేమ పరపతి సంగాల కృషి ఎనలేనిది అని రెడ్లగడ్డ అయిన నర్సంపేట పట్టణం లో రాజా బహదూర్ వెంకట్ రాం రెడ్డి విగ్రహ ప్రతిష్టాపన కు సభ్యులు అందరూ తీర్మానం చేశారు.ఈ కార్యక్రమం లో రెడ్డి సంగం రాష్ట్ర ఉపాధ్యక్షులు కామిడి సతీష్ రెడ్డి, కో ఆర్డినేటర్ మాడుగుల పాపి రెడ్డి,పరపతి సంఘాల అధ్యక్షులు యెర్ర యాకూబ్ రెడ్డి,గౌరవ అధ్యక్షులు డా.ఆంధ్రూ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి,ఎర్ర జగన్ మోహన్ రెడ్డి, మోతే జై పాల్ రెడ్డి,నల్ల రాజి రెడ్డి,చాడ జై హింద్ రెడ్డి, ముది గంటి వెంకట్ రెడ్డి,తాటి పల్లి గణపతి రెడ్డి,బొమ్మి నేని కేశవ రెడ్డి పాల్గొన్నారు.

## టీడీపీ నాయకుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న వీరభద్ర గౌడ్



**దేవనకొండ, మార్చి 31 (పీపుల్స్ మోటివేషన్):-**

ఆలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వీరభద్ర గౌడ్ దేవనకొండ పట్టణంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, టీడీపీ కుటుంబ సభ్యుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. ముఖ్యంగా దేవనకొండ పట్టణంలోకి ప్రవేశించిన వీరభద్ర గౌడ్ కి టీడీపీ నాయకులు,కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. అదేవిధంగా బాబు పేదల అభ్యున్నతి కోసం ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల గురించి వారికి వివరించి తెలియజేశారు. ఈకార్యక్రమంలో యువ నాయకులు గిరిమల్లేశ్ అలాగే దేవనకొండ పట్టణం మరియు మండల ఆయా గ్రామాల టీడీపీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు, పెద్దఎత్తున పాల్గొన్నారు.

# గంట రవి కుమార్ పర్యటన







- **లబ్ధిదారులను స్వయంగా కలిసిన బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్**

**నర్సంపేట, మార్చి 31 (పీపుల్స్ మోటివేషన్):-**

లబ్ధిదారుల సంవృద్ధి అభియాన్ కార్యక్రమంలో భాగంగా బిజెపి నర్సంపేట పట్టణ కేంద్రంలో బూత్ నంబర్ 161,162లలో నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నరసింహారాములు ఆధ్వర్యంలో లబ్ధిదారులను కలిసి గత 10సంవత్సరల నుండి నేటి వరకు కేంద్రంలో భారతీయ జనతా పార్టీ అధికారం చేపట్టిన రోజు నుండి కేంద్రం ప్రభుత్వం నుండి అనేక సంక్షేమ పథకాల ద్వారా లబ్దిపొంద్దిన లాభార్థులను వరంగల్ జిల్లా బిజెపి అద్యక్షులు గంట రవికుమార్ ప్రత్యేక్షంగా లబ్ది దారులను కలిసి వారి ఇంటికి స్టిక్కర్లు అంటించి, సరల్ యాప్ లో అప్లోడ్ చేయించి,మరొక సారి మోడీ గారిని ఆశీర్వధించాలి అని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి నియోజకవర్గం చేరికల కమిటీ చైర్మన్, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్ ,నర్సంపేట కౌన్సలర్లు, నర్సంపేట పట్టణ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు,వివిధ మోర్చా నాయకులు, బూత్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నందికొట్కూరు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన అడ్వకేట్ జే. వెంకటరాముడు

**నందికొట్కూరు, మార్చి 31 (పీపుల్స్ మోటివేషన్):-**



నందికొట్కూరు బారు అసోసియేషన్ ప్రెసిడెంట్ గా 29ఓట్ల మెజారిటీ తో నూతనంగా ఎన్నికైన సీనియర్ అడ్వకేట్ జే వెంకట్రాముడికి ఆయన కార్యాలయం లో సన్మానం చేసి అభినందనలు తెలిపిన మండ్లెం మాజీ సర్పంచ్ ఎట్కు వి రమణ, సిపిఐ జిల్లా నాయకులు ఎం.రమేష్ బాబు, ఎంఆర్పీఎస్ జిల్లా కన్వీనర్ ఎల్.స్వాములు, దళిత సంఘం నాయకుల జి.ప్రతాప్, హుసేన్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ కి షాక్..పలు గ్రామాల్లో వైసీపీని వీడి కాంగ్రెస్ లో చేరిన పార్టీ కార్యకర్తలు

- **లోకల్ ముద్దు-నాన్ లోకల్ వద్దు అని ప్రకటించిన గ్రామస్థులు**
- **కోడుమూరు నియోజకవర్గ ఎమ్మెల్యేగా మురళీకృష్ణ ని గెలిపించుకుంటాం**

**కర్నూలు, మార్చి 31 (పీపుల్స్ మోటివేషన్):-**







వైసీపీని వీడి కాంగ్రెస్‌లో చేరిన నూతన పల్లె, రంగాపురం గ్రా మాల పార్టీ కార్యకర్తలు.

**నూతన పల్లె....**

కోడుమూరు నియోజకవర్గం కర్నూలు మండలం నూతనపల్లె గ్రామా నికి చెందిన వైసీపీ పార్టీ నాయకులు వీరేష్, జగన్ ఆధ్వర్యంలో ఉమాకాంత్ యాదవ్, పవన్,విజయ్,బాబు, వర్ధన్, ఉస్మాన్ తదితరులు వైసీపీ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.

**కొండాపురం (రంగాపురం) గ్రామం...**

సి.బెళగల్ మండలం కొండాపురం (రంగాపురం) గ్రామానికి చెందిన వైసీపీ పార్టీ నాయకుడు బోయ భాస్కర్ ఆధ్వ ర్యంలో వైసీపీ పార్టీ నాయకులు బి.గోవిందు,ప్రతాప్,చిన్న మారెప్ప, వెంకటేష్, నర్సిరెడ్డి, వినోద్ రెడ్డి, గోకారి, టి.వీరేష్, సోమప్ప, బి.మారెప్ప, బి.మధు, ఎల్లప్ప, రాందాస్, రాజు, వీరేంద్ర, రమేష్, నాగన్న,వీరేష్, హనుమంతు, నాగరాజు, సురేష్,సోమప్ప,వెంకటేష్,దాసు,తిరుమల్, అంజి,బి.వెంకటేష్, నరసింహులు,బి.గంగన్న, టి.రాజు,బడేసావ్,బి.హనునంతు, బి.వెంకటేష్,బి.తిక్కలన్న,రమేష్ దాదాపు కొండాపురం గ్రామానికి చెందిన 50 కుటుంబాలు వైసీపీ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. వీరందరికీ కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా నాయకులు కోడుమూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పరిగెల మురళీ కృష్ణ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన తరువాత వారు మాట్లాడుతూ పరిగెల మురళీకృష్ణ గారు దాదాపుగా 15 సంవత్సరాలు కోడుమూరు నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండే నాయకుడని ఎక్కడో నాన్ లోకల్ నుంచి వచ్చిన వారికి మద్దతు ఇచ్చి వారి పల్లకి లు మోయడానికి నియోజకవర్గంలో మేం సిద్ధం గా లేమని తెలిపి ఈసారి కోడుమూరు నియోజకవర్గ అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పరిగెల మురళీకృష్ణ ని గెలిపించుకోవాల్సిన అవసరం ప్రతిఒక్కరికి మీద ఉందని అందరం మద్దతుగా నిలబడి పరిగెల మురళీకృష్ణ ని గెలిపించుకుందామని వారు తెలిపారు.

## వీపన గండ్లలో ఘనంగా ఈస్టర్ వేడుకలు



**మిడుతూరు, మార్చి 31 (పీపుల్స్ మోటివేషన్):-**

మండలంలోని వీపనగండ్ల గ్రామంలో ఎస్సీ కాలనీలో ఆదివారం ఈస్టర్ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తదనంతరం ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఈస్టర్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవాళి పాప పరిహారం కోసం ఏసుక్రీస్తు శిలువపై బలి యాగం చేసి మూడో రోజు తిరిగి లేచిన రోజును ఈస్టర్ పండుగగా జరుపుకుంటామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కూలీల ఆటో బోల్తా

- **రైతులను పరామర్శించిన బుసినె విరుపాక్షి**




**ఆలూరు, మార్చి 31 (పీపుల్స్ మోటివేషన్):-**



శుక్రవారం ఆలూరు మండలంలో గుంతకల్ రోడ్ హతిబెలగల్ బస్టాండ్ సమీపంలో హులేబీడు కులీ రైతుల ఆటో టైర్ అదుపుతప్పి సుమారుగా 40 మంది గాయపడ్డారు. అందులో ముగ్గురు ప్రమాదవశాత్తు మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఆలూరు నియోజకవర్గం వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుసినె విరుపాక్షి వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించి వారికి అన్ని విధాలుగా ప్రతి ఒక్క కుటుంబానికి తోడుగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలూరు మండల కో కన్వీనర్ వీరెష్, మొలగవెల్లి రామంజీ, ఈరన్న, వైఎస్ఆర్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.